SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 17 ఏప్రిల్ 2024





## పిఠాపురం నేతన్నల ఆశయాలు శ్రీ పవన్ కళ్యాణ్ నెరవేరుస్తారు

* ఎం.ఎల్. ఎ.గా పిఠాపురంను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతారు
* ఉప్పాడ, యూ కొత్తపల్లి చేనేత సంఘాల ఆత్మీయ సమావేశంలో శ్రీ కె. నాగబాబు



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గంలో చేనేత కార్మికులు పడుతున్న సమస్యల పట్ల జనసేన ఆర్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పూర్తి అవగాహన ఉన్నదని, నేతన్నల ఆశయాలు నెరవేర్చడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మంచి ప్రణాళికతో ఉన్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. నేతన్నల కోసం మాత్రమే కాకుండా పిఠాపురం శాసనసభ్యులుగా పిఠాపురం నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతారని వెల్లడించారు. డీ.కే. చైతన్య ఆది కేశవులు గారి నేతృత్వంలో మంగళవారం పిఠాపురంలో జరిగిన పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ, యూ కొత్తపల్లి మండలాల చేనేత సంఘాల ఆత్మీయ సమావేశంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడారు. ఇటీవల తమను కలిసిన వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు తమతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు చూస్తుంటే 2019కు ముందు ఉన్న పరిస్థితి చాలా ఉత్తమం అనిపిస్తోందని, అలాంటి పరిస్థితులు మళ్ళీ రావాలని ఆశిస్తున్నట్లు చెప్పారని అన్నారు. అగ్గి పెట్టెలో పట్టే అంత చీరను తయారు చేసి దేశ అధ్యక్షులకు కానుక



ఇచ్చిన ఘనత సాధించిన చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి బాధాకరమని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని చెప్పారు. ఒక్క రూపాయి ఇచ్చి పది రూపాయలు కార్మికుల శ్రమను వైసీపీ ప్రభుత్వం దోపిడీ చేస్తోందని చెప్పారు. చేనేత వస్త్రాల తయారీ ద్వారా రావాల్సిన సబ్సిడీ కూడా నేతన్నలకు దక్కట్లేదని, ప్రభుత్వమే దళారీ వ్యవస్థను పెంచి పోషిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని శ్రీ నాగబాబు గారు ప్రకటించారు.

## సీఎంపై రాయి ఘటనలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోండి

* డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ సీపీలను బదిలీ చేయాలి
* నిష్పక్షపాత విచారణ జరిగేలా చొరవ తీసుకోండి
* ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి
* రాష్ట్ర చీఫ్ ఎలక్టొరల్ అధికారికి వినతి పత్రం సమర్పించిన జనసేన నేతలు

శతఘ్ని న్యూస్: ముఖ్యమంత్రిపై రాయి దాడి ఘటనపై బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుని, ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించేలా ఎన్నికల సంఘం అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలోని చీఫ్ ఎలక్టొరల్ అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనాకు జనసేన పిఏసి సభ్యుడు శ్రీ కోన తాతారావు, పార్టీ చేనేత వికాస విభాగం ఛైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాస రావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శ్రీ షేక్ రియాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కోన తాతారావు మాట్లాడుతూ.. "ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మీద జరిగిన దాడి ప్రజల్ని నమ్మించడానికో, సానుభూతి పొందడానికే ఆడిన డ్రామా అనిపిస్తోంది. భద్రతా వలయం మధ్య గులకరాయి ఎక్కడి నుంచి వచ్చింది. ముఖ్యమంత్రికి దెబ్బ తగిలితే తీసుకున్న చర్యలు ఏంటి? అసలు రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగనిస్తారా? అని ప్రజలు భయపడుతున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి కమిటీ వేసి దర్యాప్తు జరపాలని, ఆ కమిటీ నేరుగా ఎన్నికల కమిషన్ కి నివేదిక అందచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఎన్నికల సంఘం మీద జనసేన పార్టీకి పూర్తి స్థాయి విశ్వాసం ఉంది. ఈ ఘటనకు బాధ్యులు అయిన డీజీపీ, ఇంటిలిజెన్స్ చీఫ్, విజయవాడ నగర పోలీస్ కమిషనర్, సంబంధిత అధికారులను బదిలీ చేయాలి" అన్నారు.

* పోలీసుల వ్యాఖ్యలు హాస్యాస్పదం : శ్రీ షేక్ రియాజ్

"సీఎం మీద రాయి దాడి ఘటనలో పోలీసుల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి. మొన్నటి వరకు పరదాలు కట్టుకుని తిరిగిన ఆయన పరదాలు తీయించుకుని కరెంటు కట్ చేయించుకుని మరీ రాయి విసిరించుకున్నట్టు ఉంది. ఈ కథలన్నీ సినిమాల్లో బాగుంటాయి".

* ప్రజా వ్యతిరేకత తప్పించుకునేందుకే డ్రామాలు : శ్రీ చిల్లపల్లి శ్రీనివాస రావు

"ముఖ్యమంత్రిపై దాడి వ్యవహారంలో భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకోవడానికే ముఖ్యమంత్రి ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారు".



## ఇంటింటికీ జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం



శతఘ్ని న్యూస్: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్ధించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో –ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ వీరమహిళా సాధికార కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి తోట ప్రత్యూషాదేవి, బత్తుల వందనాంబిక. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 17 ఏప్రిల్ 2024




# రాష్ట్రంలో చెలరేగి పోతున్న డ్రగ్స్ మాఫియా: కీర్తన




**విచ్చలవిడిగా నకిలీ మెడికల్ మందులు**

**నకిలీ మందులతో ప్రాణాలు కోల్పోతున్నారు**

**కల్తీ మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్న మొద్దు నిద్రలో వైకాపా సర్కార్**

**ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే నకిలీ మందుల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం**

**అధికార పార్టీ నేతల హస్తంతో చెలరేగి పోతున్న మెడికల్ మాఫియా**

**ఆరోగ్యశ్రీ పేరుతో దోపిడి**

**డ్రగ్స్ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లేదు**

శతఘ్ని న్యూస్: తిరుపతి: ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో మెడికల్ మాఫియా రాజ్యమేలుతోందని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా ముందు కీర్తన మాట్లాడుతూ నకిలీ మందులు నుంచి ప్రారంభమైన ఈ మాఫియా, చివరికి, కర్మభూమికి తీసుకువెళ్లే ప్రవేట్ అంబులెన్స్ వరకు కొనసాగుతోంది. నకిలీ మందులు, కల్తీ మందుల విక్రయాలు, అక్రమంగా బ్లడ్, ప్లాస్మా సీరం అమ్మకాలతో మనుషుల ప్రాణాలతో మెడికల్ మాఫియా చెలగాటమదుతోంది. ఇలాంటి ముఠాలను ఆట కట్టించాల్సిన డ్రగ్ కంట్రోల్ అధికారులు మామూళ్ల మత్తులో జోగితున్నారు. మార్కెట్‌లో భారీగా డూప్లికేట్ మందులు చలామణిలో ఉన్నాయి. ప్రజలు సాధారణంగా వాడే అన్ని మందుల్లో కల్తీలు వచ్చేసాయి. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాప్స్, డ్రగ్ ఏజెన్సీస్, ఫార్మాసిలో డ్రగ్ కంట్రోలర్ తనిఖీలు చేయకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఇక కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం పేరుతో జరుగుతున్న దోపిడి అంతాఇంతా కాదు. ఈ దోపిడీ ఓపీతో స్టార్టై, అవసరం లేని అన్ని రకాల టెస్టులు వరకు సాగి, చివరికి, రోగి జబ్బుకి, డాక్టర్ రాసి ఇచ్చిన మందులకి సంబంధం లేనఒతవరకు ఉంటుంది. వీటన్నింటి కంటే దారుణమైన విషయం ఏమిటంటే, ఛావుబ్రతుకుల్లో ఉన్న పేషంట్ గాని, లేక చనిపోయిన వారి మృతదేహాన్ని వారి స్వగ్రామంకి తరలించాలంటే, వేలల్లో అంబులెన్స్ డ్రైవర్లకు డబ్బులు ముట్టచెప్పాల్సిన పరిస్థితి దాపురించింది. ఇటీవల కాలంలో తిరుపతి రుయా ఆసుపత్రిలో ఓ చిన్నారి అనారోగ్యంతో మృతి చెందితే, ప్రవేట్ అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలను తట్టుకోలేక అతండ్రి బిడ్డ మృతదేహాన్ని భుజాన వేసుకుని, మోటర్ బైక్ పై వెళ్లిన ఘటన దిగ్భ్రాంతి గురిచేసింది. సమాజంలో, మనుషులలో మానవత్వం కరువైఒదని తెలుస్తోంది. ఈ మాఫియా వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం ఉంది. కాబట్టే వారు ప్రజలను జలగాళ్ల పిక్కుతింటున్నారు. వీటన్నింటిని నియంత్రించడానికి, కూకటి వేళ్ళతో పెకిలించి వేయడానికి కూటమిని బలపర్చండి. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే, మెడికల్ మాఫియా భరతం పడుతాం. నిరుపేదలకు ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యాన్ని ఉచితంగా అందించేలా చర్యలు చేపడతాం కల్తీలు, నకిలీలు లేని ఆరోగ్యకరమైన తిరుపతి నగరాన్ని మీ అందరి సహకారంతో నిర్మిస్తాం.

## నిమ్మక జయక్రిష్ణ గెలుపుకు కృషి చేస్తాం!

శతఘ్ని న్యూస్: పాలకొండ: ఎం.సింగుపురం గ్రామం నుంచి జనసేనలో చేరిన 250 మంది కూటమి అభ్యర్ధి జయకృష్ణ గెలుపునకు మేముంతా నిర్ణయం తీసుకున్నామని ఎం.సింగుపురం గ్రామం జనసేనలో చేరిన కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో జయకృష్ణ ఆధ్వర్యాన 60 కుటుంబాలు నుంచి సుమారు 250 మంది కార్యకర్తలకు జనసేన కండువాలు వేసి జనసేన పార్టీలోకి జయకృష్ణ ఆహ్వానించారు. జనసేన పార్టీలో చేరిన వారు బొర్ర రవి, శివ్వాల రాంబాబు, అలజంగి రమేష్ బాబు, మురపాక దుర్గారావు, నేపాకుల సుదీర్, పాతరపల్లి బాగిశెట్టి, గొర్లె సంగమేష్, సవిరిగాన శేఖర్, బత్తిన జగదీశ్, రాజన నవీన్, సవిరిగాన శ్రీనివాస్ రావు, అలుగు శంకర్ రావు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, పాలకొండ టౌన్ పార్ట్ అధ్యక్షులు గంట సంతోష్, పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, జనసేన మండల పార్టీ నాయకులు మిడతాన ప్రసాద్, పెనుగొండ రాజశేఖర్, మాదాసి సంతోష్, పోరాడ గజేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.




## జనం మెచ్చిన జనసేనలో చేరుతాం!

శతఘ్ని న్యూస్: నెల్లూరు: జనం మెచ్చిన జనసేనలో చేరుతాం, ప్రజా ప్రభుత్వం ఏర్పరుస్తాం అంటూ యువత భారీ ఎత్తున జనసేన పార్టీలో చేరారు. కందుకూరు నియోజకవర్గం, గుడ్లూరు మండలం, పెదపావని గ్రామం, జనసైనికుల కోరిక మేరకు వచ్చిన జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ రోజు జనసేన తరపున నిలబడిన, చేరుతున్న ప్రతి ఒక్కరు కూడా విలువలతో కూడుకున్న రాజకీయం చేయడానికి నిలబడిన వారే.. పోటీ చేస్తున్న రెండు పార్టీలు విడిచి జనసేన పార్టీలో చేరటం వీరికి జనసేన పార్టీ మీద పవన్ కళ్యాణ్ గారి మీద ఉన్న అభిమానాన్ని చాటి చెబుతుంది.. పార్టీలో చేరిన అందరూ కష్టపడి ఉమ్మడి జనసేన తెలుగుదేశం బిజెపిల అభ్యర్థులు ఎమ్మెల్యే నాగేశ్వరావు గారిని ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించేందుకు కృషి చేయాలి. శ్రీకాకుళం తర్వాత ఎక్కువగా ఫ్లోరైడ్ బాధితులు ఉన్న కనిగిరి ప్రాంతంలో మంచి నీటి వసతి కల్పించాలని వైఫల్యం చెందారు. 2019లో కనిగిరిలో ఐఐటి కాలేజీ కట్టిస్తానన్న హామీ ఏమైందో ఇప్పటికే తెలియలేదు. ప్రభుత్వ భుముల కబ్జా, ఉద్యోగస్తుల జీతాలు డ్రా చేసి వాడుకోవడం వంటి అనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గడపగడపకి వెళ్ళినప్పుడు తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. బెంగళూరులో ఉంటూ రయల్ ఎస్టేట్ వ్యాపారం చెస్కుంటూ. అప్పుడప్పుడు వచ్చిపోతుంటారని ప్రజలందరికీ తెలుసు. కందుకూరులో కూడా అదే పరిస్థితి కొనసాగే పరిస్థితి ఉంది. ప్రజలందరికీ ప్రజలు ఎవరిని పట్టించుకునే పరిస్థితి లేదు పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ని తరిమి కొట్టాల్సిందిగా పిలుపునిచ్చారు డిపాజిట్లు లేకుండా వైఎస్సార్సీపీని ఓడించాలి. ఇక్కడ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యేగా కనిగిరి లో ఏమీ చేయలేదు, ఎంతో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.. స్థానికంగా పోటీ చేస్తే ఓడిపోతానని భయంతో ఇక్కడికి వచ్చిన వారే కాబట్టి ప్రజలందరూ బుద్ధి చెప్పండి. సూపర్ సిక్స్ గ్యారెంటీలు" ఆంధ్రప్రదేశ్ అంతటా కీలక సమస్యలను పరిష్కరించేందుకు మరియు పౌరుల జీవితాలను మెరుగుపరచ గలవు.. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో జనసేన పార్టీని పెద్దల సూచనల సూచనలతో మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఏప్రిల్ 2024








## బందరు పార్లమెంట్ లో జనసేన సమన్వయ సమావేశం





శతఘ్ని న్యూస్: అవనిగడ్డ: జనసేన పార్టీ బందరు పార్లమెంట్ లో మంగళవారం అవనిగడ్డ, పామర్రు, బందరు, పెడన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, బండి రామకృష్ణ, అక్కల రామ మోహన రావు (గాంధి), పార్వతి నాయుడు, అజయ్ వర్మ, బాడిత శంకర్, చిలకపూడి పాపారావు, ఎన్ నరేష్ తదితరులు పాలుగోన్నారు.

## కొవెలపాలెం గ్రామంలో జనసేన, బిజెపి, టీడీపీల ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: అల్లూరి జిల్లా, రంపచోడవరం నియోజవర్గం, అడ్డతీగల మండలం, భీమవరం పంచాయతీ, కొవెలపాలెం గ్రామంలో మంగళవారం అభివృద్ధి జరగాలంటే జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి అభ్యర్థులు గెలిపించండి వివరించడం జరిగింది. అరకు పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి కొత్తపల్లి గీత, రంపచోడవరం నియోజవర్గం ఎం ఎల్ ఏ అభ్యర్థి శ్రీమతి మిరియాల శిరీష దేవి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, చెదల అంజి తెలుగుదేశం ఎక్స్ ఎం.పి. టి.సి ముర్ల నూకరత్నం మరియు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లకు తెరలేపిన అధికార వైస్సార్సీపీ పార్టీ

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గంలో సుమారు 20 వేల దొంగ ఓట్లు ఉన్నాయని టిడిపి, బిజెపి, జనసేన కూటిమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆరోపించారు. ఇది రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయ పోరాటం చేస్తామన్నారు. దీనిపై ఆయన రాజానగరం తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్ కు దొంగ ఓట్లు వివరాలతో వినతిపత్రం అందజేశారు. అనంతరం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారు విలేకర్లతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే ఇంటి నెంబర్ లేకుండా 2500 ఓట్లు, ఒకే వ్యక్తికి రెండు ఓట్లుగా ఉన్నవి సుమారు ఐదు వేలు, భార్యాభర్త ఉంటున్న ఇంటిలో రెండు ఓట్ల బదులుగా పది దొంగ ఓట్లుగా నమెదు జరిగాయన్నారు. రాజానగరం సమీపంలో సూర్యారావుపేటలో ఒకే ఇంటి నెంబర్ తో 144 ఓట్ల నమోదు చేశారన్నారు. వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ అధికారులను భయపెట్టి అధికార పార్టీ నాయకులు దొంగ ఓట్లు నమోదు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన – తెలుగుదేశం – బిజెపి పార్టీల నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు: డా. రవి కుమార్ మిడతాన



శతఘ్ని న్యూస్: గజపతినగరం: ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గంట్యాడ మండలం, బుడతనపల్లి గ్రామంలో జనసేన టిడిపి నాయకులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ జిల్లా నాయకులు డా. రవి కుమార్ మిడతాన అన్నారు. అందరూ కలిసి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కట్టుబడి ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ రంది రాము నాయుడు, అర్జున్ మాస్టర్, బూడతనపల్లి గ్రామం మాజీ సర్పంచ్, గంట్యాడ జనసేన మండల కో-కన్వీనర్ బొమ్మడి ఏర్ని నాయుడు, జనసేన, టిడిపి నాయకులు కార్యక్తలు పాల్గొన్నారు.

## వైసిపి ఎన్నికల స్వార్థానికి, వాలంటీర్లను బలితీసుకుంటున్నారు!




శతఘ్ని న్యూస్: బొబ్బిలి: వైసిపి వారికి అంత దురదగా ఉంటే.. ముందు వైసిపి కౌన్సిలర్లు, వివిధ అధికార హోదాల్లో ఉన్న వైసిపి ప్రతినిధులు రాజీనామా చేసాక తర్వాత వాలంటీర్ల జోలికి రండి. వాలంటీర్లకు ఇష్టం లేకపోయినా, వైసిపి కూలీలుగా వాడుకోవడానికి చూస్తున్నారు. వైసిపి ఎలాగో ఓడిపోతుందని, తమతో పాటు వాలంటీర్ల భవిష్యత్తును కూడా నాశనం చెయ్యాలని చూస్తున్నారు. న్యాయబద్ధంగా పని చేసిన ప్రతీ వాలంటీర్ భవితవ్యానికి తెలుగుదేశం, జనసేన, బిజేపి ప్రభుత్వం హామీ ఉంటుంది. మన ప్రభుత్వంలో జీతం 10,000 కు పెంపు ఖచ్చితంగా జరుగుతుంది. వైసీపి నాయకుల చేతిలో మానసిక చిత్రహింసలకు గురౌతున్న వాలంటీర్లకు విజయనగరం మరియు మన్యం జిల్లా కలెక్టర్లు మరియు ఎన్నికల యంత్రాంగం భరోసాగా నిలవాలని డిమాండ్ చేస్తున్నాం. వాలంటీర్ల నిర్వహణ సంస్థ, ఎఫ్.ఓ.ఏ యంత్రాంగాన్ని తక్షణమే ఎలక్షన్ కమీషన్ అధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని బాబు పాలూరు పేర్కొన్నారు.

## పరిగి మండలంలో జనసేన, టిడిపిల ఉమ్మడి ప్రచారం


శతఘ్ని న్యూస్: పెనుగొండ నియోజకవర్గం: జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మరియు ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారధిలకు మద్దతుగా పరిగి మండలం కేంద్రంలో ఎర్రగుంట, శాసనకూట గ్రామాల్లో ప్రచార కార్యక్రమాల్లో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జనసేన నాయకులు జిల్లా సంయుక్త కార్యదర్శి శివ మండల నాయకులు నారాయణస్వామి, బాలు, రామాంజినప్ప, శివశంకర్, అశ్విత కార్యకర్తలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఏప్రిల్ 2024





## డ్రైవర్లకు అండగా ఉంటా: బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్లకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద మంగళవారం తాడేపల్లిగూడెంకు చెందిన 400 మంది ఆటో డ్రైవర్లు బొలిశెట్టి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒక డ్రైవర్ కొడుకు నేనని తనకు మోటర్ ఫీల్డ్ లో ఉన్న కష్టాలు తెలుసు అని పేర్కొన్నారు. అధికారంలోకి రాబోయేది కోటమేనని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాను తోడుగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణం, పెంటపాడు తాడేపల్లిగూడెం మండలాల యూనియన్ల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## విజయచంద్ర గెలుపే జనసేన లక్ష్యం



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం: పార్వతీపురం మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి అధ్యర్యంలో జనసేన పార్టీ మండల టీం గ్రామ బాట చేపట్టింది. రానున్న ఎన్నికల్లో భాగంగా మండలంలో 8 గ్రామ పంచాయితీలలో జనసేన గ్రామ బాట నిర్వహించడానికి శ్రీకారం చుట్టింది. అయితే, మొదటగా పెదమరికి పంచాయతీలో శివన్నదొర వలస, చందలింగి, కొత్త చందలింగి గ్రామాలలో గ్రామ బాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షురాలు ఆగూరు మణి మాట్లాడుతూ.. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు ఆవశ్యకతను గూర్చి వివరించారు. గ్రామ పెద్దలు, యువతతో కలిసి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్డు, పెన్షన్లు, రక్షిత త్రాగునీరు, ఆగిన ఇల్లు, కాలువలు, పారిశుద్ధ్యం గురించి పరిష్కారించే దిశగా కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు జిల్లా కార్యక్రమాల కార్య నిర్వహణ కార్యదర్శి చిట్లు గణేశ్వరరావు, ఖాతా విశ్వేశ్వరరావు, అక్కెన భాస్కరరావు, బొండపల్లి జనార్ధన, ఆగూరు మహేష్, అగ్గాల నవీన్, ప్రసాద్, రమేష్ , బాషా మరియు తెలుగు దేశం పార్టీ స్థానిక నాయకులు పీడక లక్ష్మణరావు, ఊయక వాసు, విజయ్, గౌరి, శ్రీను తదితరులు మరియు ఆ గ్రామ పెద్దలు, యువత అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## నీటి కష్టాలకు కారణం జగనే!!



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: ప్రజలకు తాగునీరు అందించటంలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, వేసవిలో ఆ ప్రభావం మరింత తీవ్రంగా ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవటం, తాగునీటి పథకాలకు నిధులు కేటాయించకపోవడం వల్ల వేసవి ప్రారంభంలోనే ప్రజలకు తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక, తగినన్ని నిధులు లేకపోవడంతో చెరువులు నింపుకోలేకపోయారని. వైసీపీ ప్రభుత్వం తాగు నీటి చెరువులను నింపడంలో చేసిన నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందన్నారు. తాగు నీరు ఇవ్వండి మహాప్రభో అని ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. పట్టణాలతో పాటు గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి పట్టణాలతో పాటు, పల్లెల్లో కూడా నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని బాలాజి స్పష్టం చేశారు. నాదెండ్ల మండలంలోని నాదెండ్ల, గణపవరం, అప్పాపురం, ఎండుగంపాలెం, కనపర్రు,బుక్కాపురం, ఇర్లపాడు, తుబాడు చెరువులు ఎండి పోవడంతో తుర్లపాడు మేజర్ నుంచి చెరువులకు నీరు అందించాలని ప్రజలు ఆందోళనకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు. పెరుగుతున్న అవసరాలకు సరిపడా నీరందడం లేదన్నారు. వేసవిలో గుక్కెడు నీటి కోసం పట్టణ ప్రజలు అల్లాడుతున్నారని, నాభాకనుగుణంగా ఒక్కో వ్యక్తికి సగటున వంద లీటర్లపైన నీరందించాల్సి ఉండగా, ఏ పట్టణంలో కూడా 70 లీటర్ల నీటిని అందించలేకపోతున్నారని మండి పడ్డారు . రక్షిత నీటి పథకాల విస్తరణ గురించి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. పట్టణాల్లో అదనంగా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్ల నిర్మాణానికి నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపారని ఆరోపించారు. పన్నుల వసూళ్లపై చూపిన శ్రద్ధ నీటి సరఫరా మెరుగుదలకు ఏ మాత్రం చూపలేదని, అందుకే ఇటువంటి పరిసితి వాటిల్లిందని విమర్శించారు. నిధులు రాకే ఇబ్బందులు.. జగన్ ప్రభుత్వం తాగునీటి పథకాలకు నిధులు విడదల చేయకపోవటంతోనే ఇటువంటి పరిస్థితి వాటిల్లిందని బాలాజి ఆరోపించారు. చిలకలూరిపేట లాంటి పట్టణంలో ప్రతి రోజు తాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా.. నిధులు లేక ప్రతి వేసవిలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమృత్ పథకం ద్వారా గుంటూరు కెనాల్ నుంచి పైపులైన్ ద్వారా చెరువులకు నీరు నింపుకోవటానికి అవకాశం ఉందని, కాని ప్రభుత్వం ఇందుకు అవసరమైన రూ. 80 కోట్లు విడదల చేయకపోవడంతో పట్టణ ప్రజలకు శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలోనూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లోనూ తాగునీటి పథకాలకు నిధులు విడదల చేయకపోవటం వల్లనే వేసవి ఆరంభంలోనే నీటి కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు.

## రాచర్ల గ్రామంలో టీడీపీ, జనసేన, బిజెపిల ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం: జనసేన ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ ఆదేశాలు మేరకు వరదయ్య పాలెం మండల అధ్యక్షులు అంబటి చిరంజీవి యాదవ్ అధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారిని సైకిల్ గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించలి అని చేప్పడం జరిగింది. బీజేపీ, టీడీపీ, జనసేన, ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ గారిని కమలం గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించు కోవలన్ని చేప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల సీనియర్ టీడీపీ నాయకులు మధునాయుడు, ధనంజయ నాయుడు, రాజేంద్ర నాయుడు, మురళీ నాయుడు, శివాజీ నాయుడు జనసేన పార్టీ ఉపఅధ్యక్షుడు తులసి రామ్ ప్రధాన కార్యదర్శులు వసంత్ కుమార్, కేశవ, సంయుక్త కార్యదర్శులు పృధ్వి, పరశురామ్, కార్యకర్తలు భాగ్యరాజ్, రాజేష్, బాబు, గిరి బాబు, గురవయ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంపల్లి గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: శెట్టూరు మండలం(చిన్నంపల్లి): కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం, చిన్నంపల్లి గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకి మద్దతుగా వారి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటా టిడిపి, జనసేన ఉమ్మడి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ ప్రచారంలో ఇంటింటికి మేనిఫెస్టో అంశాలను, మహాశక్తి పథకాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం జనసేన వీరమహిళలు షేక్ తార, మమత, కల్పన, శెట్టూరు మండల అధ్యక్షులు కాంత్ రాజు, మండల ఉపాధ్యక్షులు చెర్లోపల్లి రామలింగ, ఎర్రిస్వామి, మండల కార్యదర్శులు ఆర్.ఎం.పి డాక్టర్ వెంకటేష్, కళ్యాణదుర్గం ముఖ్య నాయకులు గంగరాజు, పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, కళ్యాణదుర్గం మండల ప్రధాన కార్యదర్శులు అనిల్ పాల్యం, కార్తీక్, కళ్యాణదుర్గం మండల కమిటీ సభ్యులు చిత్తప్ప, రుహుల్ల, కళ్యాణదుర్గం నాయకులు మోహన్, సతీష్, నియోజకవర్గ జనసేన పార్టీ మీడియా ఇంచార్జ్ రాయుడు మరియు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## షాజహాన్ భాషా, శ్రీరామ రామాంజనేయులుకి అపూర్వ ఘన స్వాగతం



శతఘ్ని న్యూస్: మదనపల్లె రూరల్ మండలం, చిప్పిలి గ్రామం నందు మదనపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాషా, శ్రీరామ రామాంజనేయులుకి భారీగా ఏర్పాటుచేసిన కొబ్బరికాయల గజమాలతో ఘనస్వాగతం పలికిన చిప్పిలి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, గ్రామ ప్రజలు షాజహాన్ భాషా, శ్రీరామ రామాంజనేయులుకి గ్రామ గ్రామాన ఎటు చూసినా అశేష ప్రజానీకం స్వాగత నీరాజనాలు పలుకుతూ అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని పేరుపేరునా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 17 ఏప్రిల్ 2024




# 14వ డివిజన్ లో సంకల్ప యాత్ర



శతఘ్ని న్యూస్: ఏలూరు: పచ్చి అబద్దాలు, నవ మోసాలతో అన్నివర్గాల వారిని ఇబ్బందులకు గురిచేస్తోన్న సైకో సిఎం జగన్మోహన్ రెడ్డి వలలో మరోసారి పడేందుకు ప్రజలెవ్వరూ సిద్ధంగా లేరని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి స్పష్టం చేశారు.. రాష్ట్రంలో అకస్మాత్తుగా కమ్ముకున్న జగన్మాయ నుండి బయటపడేందుకు ప్రజలంతా ఏకమై రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్ధులను ఆశీర్వదించాలని కోరారు.. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలందరినీ కలుస్తూ, వారికి భవిష్యత్తుపై భరోసా కల్పిస్తూ వస్తున్నారు కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి.. ప్రజాక్షేత్రంలో నిత్యం నిలుస్తూ, వారి సమస్యలను తెలుసుకొనేందుకు అత్యధిక సమయాన్ని కేటాయిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ఆయా కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు వెళ్తున్నారు. తాజాగా ఏలూరు 31, 32, 14 డివిజన్ల పరిధిలో నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయనతో పాటు రెడ్డి అప్పల నాయుడు, మధ్యాహ్నపు బలరాం పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరిస్తూ వారికి భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా శివ నగర్,సాయి నగర్ కాలనీలో సంకల్ప యాత్రలో పర్యటించిన రెడ్డి అప్పల నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఈ డివిజన్ లో ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని, ఈ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మరుగున పడిందని, వీధి లైట్లు సక్రమంగా పని చేయడం లేదు.. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరిస్తున్న ప్రజా అణచివేతతో అందరూ విసిగి చెంది ఉన్నారు. ఇంటి పన్నులు, చెత్త పన్నులు, కరెంటు బిల్లులు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. మే 13వ తేదీన జరుగబోయే ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బడేటి చంటి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన డివిజన్ ప్రజలను అభ్యర్థించారు..ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులతో పాటు జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, నాయకులు సరిది రాజేష్,అల్లు సాయి చరణ్, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, కందుకూరి ఈశ్వరరావు, జనసేన రవి, కోలా శివ, నూకల సాయి ప్రసాద్, బోండా రాము నాయుడు, బుద్ధా నాగేశ్వరరావు, వీరమహిళలు కావూరి వాణిశ్రీ, తుమ్మపాల ఉమా దుర్గ, గుదే నాగమణి, కొసనం ప్రమీల, గాయత్రి భారీ సంఖ్యలో జనసేన తెలుగుదేశం బిజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్తు



శతఘ్ని న్యూస్: కాకినాడ: గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలంతా అష్ట కష్టాలు పడ్డారని, కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ మూడవ డివిజన్లో టిడిపి కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, బిజెపి కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ రంబాల వెంకటేశ్వరరావు లతో కలిసి ఇంటింటా ప్రచారఒ నిర్వహించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ గత ఐదేళ్లలోని నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే కన్నబాబు ఏనాడు కనబడలేదని, రోడ్ షోలతోనే ప్రచారం సాగిస్తున్నారని, ప్రజల ముందుకు ధైర్యంగా రాలేకపోతున్నారన్నారు. దొంగ ఓట్లు, చీకటి రాజకీయాలు చేసి గెలవాలని కన్నబాబు ప్రయత్నం చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రజాక్షేత్రంలో ధైర్యంగా ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థించే ధైర్యం వైసిపి పార్టీకి లేదని, చంద్రబాబు నాయుడు, పవన్కళ్యాణ్ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో తాము అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కూటమిని గౌరవించే ప్రతి ఒక్కరు గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెదమైన వాని లంక గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: పెదమైన వాని లంక గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి సతీమణి శ్రీమతి సునీత మరియు వారి సోదరుడు బొమ్మిడి సునీల్ నాయకర్ మరియు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వలవల నాని, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, కొల్లాటి గోపీకృష్ణ, వాతాడి రమేష్, అందే దొరబాబు, బొమ్మిడి సూర్యకుమారి, తోట అరుణ, లక్కు బాబీ, వలవల కుమార్, కడలి పద్మారావు, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, గుబ్బల నాగరాజు, శంకు భాస్కర్ నాయుడు, షేక్ మౌలాలి, బళ్ల హనుమంతు, మైలా వసంతరావు, మైల శివ, గన్నాబత్తుల ప్రసాద్, వాతాడి ఉమ, కుసుమ కిరణ్ మైల ముత్యాలరాజు, పొన్నమండ ముత్యాలరాజు, పొన్నమండ సీతారామరాజు, సుంకరపు వెంకటేశ్వరరావు, తిరుమాని జనార్ధనరావు, మైల జనార్ధనరావు, తిరుమాని ముత్యాలరాజు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై జరిగిన దాడిపై విచారణ జరపాలి



శతఘ్ని న్యూస్: మంగళగిరి: ఏపి ఈసిని కలిసిన జనసేన పీఏసీ మెంబర్ కోన తాతారావు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ తదితరులు ముఖ్యమంత్రిపై విజయవాడలో జరిగిన దాడి పై వాస్తవాలు తేల్చాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై విజయవాడలో గులక రాయి పడింది. అది వాస్తవమో..? వాళ్ళే చేయించారో..? అనేదానిపై జనం అయోమయంలో ఉన్నారు. దానిని నిగ్గు తేల్చాలని కోరాం. డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీ అక్కడే ఉన్నారు..ఏమి చేస్తున్నారు?

ముఖ్యమంత్రిపై రాయి వేస్తే ఇంతవరకు ఎందుకు తేల్చలేదు. స్వచ్ఛ, పారదర్శకంగా ఎన్నికలు జరగాలంటే, ఒక స్వతంత్ర కమిటీ వేసి విచారణ జరపాలి. కమిటీ రిపోర్ట్ ఎన్నికల కమిషన్ కి ఇవ్వాలి.. ఎన్నికల కమిషన్ పై మాకు పూర్తి నమ్మకం ఉంది. ముఖ్యమంత్రి బస్సు యాత్రలో ఎందుకు కరెంట్ తీశారు? డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీ, పవర్ డిస్ట్రిబ్యూషన్ ఎండి పై విచారణ జరపాలి.. వాళ్ళను విచారణ చేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయి.

కోడి కత్తి మాదిరిగా చేసి, సింపథీతో ఓట్లు సంపాదించాలని చూస్తున్నారా? దీనిపై పూర్తి విచారణ జరగాలి? రాయి విసిరిన వ్యక్తి ఎంత ఎక్స్పర్ట్ అయితే ఒక రాయి.. ఒకరికి తగిలిన తర్వాత మరొకరికి తగులుతుంది?. దాడిపై పోలీసులు మాటలు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉంది. వాళ్ళ ప్రభుత్వంలోనే కరెంట్ తీయించుకుని, రాయి వేయించుకొని డ్రామా ఆడుతున్నారు. క్వార్టర్ బాటిల్ ఇవ్వలేదని రాయి వేశారు అని సీపి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్ పై చర్యలు తీసుకొని ఎన్నికల విధులు నుండి బహిష్కరించాలి. రాయి డ్రామా ఎన్నికల స్టంట్ మాత్రమే.

ఒక్క రాయి ఇద్దరు తగిలిందంటా.. కానీ రాయి మాత్రం కనపడటంలేదంటా..? స్వయాన ముఖ్యమంత్రిపై దాడి జరిగితే ఇంటెలిజెన్స్ వైపల్యంగా కాదా..? ఇంటెలిజెన్స్ ఏవిధంగా పనిచేస్తుందో అర్థం అవుతుంది. మరో సామాన్యుడినీ బలి చేసేందుకు సిద్ధం అయ్యారు. ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారు. అధికారుల వైఫల్యంపై పూర్తి దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

# వాసాల తిప్పలో టీడీపీ అభ్యర్థి ఆనందరావు ప్రచారం






శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కూటమి తెలుగు దేశం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అయితా బత్తుల ఆనందరావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉప్పలగుప్తం మండలం, వాసాలతిప్పలో ఇంటింటా ప్రచారం చేస్తు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని ఓటర్లను అభ్యర్దించారు. ఈ ప్రచారంలో అమలాపురం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, తెలుగు దేశం రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రి రామస్వామి (దత్తుడు ), దేశం శెట్టి లక్ష్మి నారాయణ, దాసం గోపి, జనసేన నాయకులు నల్లా శ్రీధర్, పడాలనానాజీ, తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 17 ఏప్రిల్ 2024


## తిరుపతి మీడియా సమావేశంలో డా. పసుపులేటి హరిప్రసాద్



శతఘ్ని న్యూస్: తిరుపతిలో జరిగిన భూ కుంభకోణం సంబందించి జనసేన జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1500 టి డి ఏ బండ్లకు గాను 342 మాత్రమే ఇచ్చారని మిగతా పేద ప్రజలకు అన్యాయం చేసారని కొన్ని వేల కోట్లు కుంభకోణం జరిగినట్లు తెలియజేసారు. అలాగే ఎన్.డి.ఏ ప్రభుత్వం వచ్చిన వెంటనే బాధితులందరికి న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారు, ఈ కుంబకోణంలో ఎవరు అయితే ఉన్నారో వాళ్ళపైన తగిన చర్యలు తీసుకొని వారికి తగిన బుద్ధి చెప్పి అన్యాయం జరిగిన ప్రజలకు అండగా ఉంటాము అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బీజేపీ నాయకులు భాను ప్రకాష్ జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి నాయకులు అందరూ పాల్గొన్నారు.

## నడుకూరులో వైస్సార్సీపీ నుండి జనసేన పార్టీలో భారీగా చేరికలు



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: నడుకూరు గ్రామం జనసేన పార్టీ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్, నియోజకవర్గ నాయకుడు మత్స పుండరీకం ఆధ్వర్యంలో మాజీ బి ఎస్ ఎఫ్ జవాన్ మత్స వెంకట రమణ అధ్యక్షతన పాలకొండ నియోజక వర్గం జనసేన పార్టీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ కండువాలు వేసి నడుకూరు పంచాయతీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ బత్తుల సాయి కుమారి, 1.యజల పోలీస్, 6వవార్డ్ మంతిని ఫకీరు నాయుడు, 7వ వార్డ్ తూముల ధనుంజయ నాయుడు, 8వ వార్డ్ మత్స జయలక్ష్మి, 9వ వార్డ్ బౌరొతు లక్ష్మి, 10 వ వార్డ్ మజ్జి ముసలి నాయుడు వార్డ్ మెంబెర్స్ , మాజీ వార్డ్ మెంబెర్స్ మత్స. లక్ష్మి, సాధు కసియ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల అప్పల నాయుడు, బత్తుల భాస్కర రావు, లెంక రవికుమార్, యర్రపాత్రుని శ్రీనివాసరావు, బత్తుల భుజింగా రావు, మరియ వైస్సార్సీపీ నుండి 100 కుటుంబాలు మహిళలు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలోకి ఆహ్వానిచారు. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యిందని ఈ ఎన్నికల్లో పాలకొండ లో జనసేన పార్టీ గెలుస్తుందని, రాష్ట్రంలో జనసేన, బీజేపీ, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జనసేన జాని, జనసేన పార్టీ వీరఘట్టం టౌన్ అధ్యక్షుడు సరిపల్లి అచ్చుత్, కర్ణేన సాయి పవన్, నందివాడ పండు, మెడిద సందీప్, ఉదయాన చరణ్, దత్తి సంతోష్, బొత్స కార్తీక్, చుక్క భార్గవ, సూపర్ టైలర్, ఉదయాన శ్యామ్, తెలుగుదేశం నాయకులు వెలగడ శ్రీనివాసరావు, ఉదయాన ఉదయ్, కృష్ణ మూర్తి నాయుడు, ముంజేటి అప్పల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి విశ్వరూప్ ఛాలెంజ్ స్వీకరించిన అనందరావు

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: గురివింద మాదిరిగా నీవు మాట్లాడుతుంటే ఆశ్చర్యం కలుగుతుంది. నీ వ్యక్తిత్వం మీద నాది చాలా గొప్పది. ఎవరికయినా ఉపకారం చేసాను తప్పఅపకారం చేయలేదు. నీవు ఎంత మందిని ఇబ్బంది పెట్టావో అందరికి తెలుసు అంటూ మంత్రి విశ్వరూప్ పై టిడిపి అభ్యర్థి అయితా బత్తుల అనందరావు మండిపడ్డారు. స్థానిక శుభ గృహ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు. ఈ ఎన్నిక విశ్వరూప్ వ్యక్తిత్వం పైన, ఆనందరావు వ్యక్తిత్వం పైన జరుగుతుందని అనడం తనకు ఆశ్చర్యాన్ని గురి చేసిందన్నారు. ఎందుకంటే గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి ఎన్నో లక్షల కోట్లు సంక్షేమ పథకాలు ఇచ్చాను అనడం, అలాగే మంత్రిగా పనిచేసిన విశ్వరూప్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని అబద్ధపు మాటలు చెప్పి గత ఐదు సంవత్సరాలుగా ప్రజలను మోసగించారన్న విషయం ప్రజల గ్రహించాలన్నారు. ఎందుకంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను నాకు ఓటేయండి అని అడగాలి గాని నా వ్యక్తిత్వాన్ని చూసి ఓటెయ్యండి అనడం వారు ఈ రాష్ట్ర ప్రజలకు ఏమి చేయలేదని అర్థం అవుతుందని అన్నారు. విశ్వరూప్ సవాళ్లను తప్పక స్వీకరిస్తానని ఎందుకంటే అమలాపురం నియోజకవర్గ ప్రజలకు ఆనందరావు వ్యక్తిత్వం ఏంటో తెలుసునన్నారు. తాను గెలిచిన తరువాత చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమం లో మెట్ల రమణబాబు, అల్లాడ స్వామి నాయుడు, పెచ్చేట్టి విజయలక్ష్మి, జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు, ఇసుకపట్ల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం



శతఘ్ని న్యూస్: తిరుపతిలో జనసేన టీడీపీ బీజేపీ నాయకుల ఉమ్మడి సమావేశంలో పాల్గొన్న బీజేపీ అబ్సర్వర్ పేరాల శేఖర్ రావు జనసేన జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు భాను ప్రకాష్, ఉమ్మడి పార్టీల ముఖ్య నాయకులు. ఉమ్మడి నాయకుల సమావేశంలో జనసేన బీజేపీ గుర్తులను ప్రజల్లోకి తీసుకెళ్లాలా మనం ప్రజల్లోకి తీసుకెళ్లాలి తిరుపతిలోని రాష్ట్ర జిల్లా నగర వార్ బూత్ నాయకులు అందరూ తిరుపతి ఎమ్మెల్యే గుర్తు గాజు గ్లాసు, ఎంపీ గుర్తు బీజేపీ కమలం గుర్తు అని ప్రజల్లోకి తీసుకెళ్లేలాగా మనం కృషి చేయాలి అని సోషల్ మీడియా మధ్యమాల్లో అందరికి తెలిసేలా ప్రతి ఒక్కరు పనిచేయాలి అని ఉమ్మడి నాయకులతో దిశనిర్దేశం చేసారు. ఉమ్మడి పార్టీలు క్షేత్ర స్థాయిలో భలంగా ఉన్నాయి మనం ఈ ఎన్నికల్లో ఎన్ డి ఏ ప్రభుత్వం స్థాపించేందుకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. జనసేన బీజేపీ టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నారు. జనసేన బీజేపీ టీడీపీ నేతలు కలసి పార్టీ శ్రేణులు ఉమ్మడిగా పార్టీ ఆదినాయకత్వం సూచించిన కార్యాచరణ అర్థమయ్యేలా చూడాలని ఉమ్మడి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో మన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరాణి శ్రీనివాసులు గారిని ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ గారిని గెలిపించి ఉమ్మడి అదినాయకులకు కానుకగా ఇద్దాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఊక విజయ్ కుమార్, బీజేపీ నాయకులు సామంచి శ్రీనివాస్, జనసేన జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, రాయలసీమ మహిళా కోఆర్డినేటర్ ఆకుల వనజ, జిల్లా కార్యదర్శి ఆనంద్, సీనియర్ నాయకురాలు జయంతమ్మ ఉమ్మడి జనసేన టీడీపీ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి విజయం తథ్యం: తీగల



శతఘ్ని న్యూస్: జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ఉమ్మడి నెల్లూరుజిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు మండలంలోని కాంద్ర గ్రామంలో మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులతో కలిసి షణ్ముఖవ్యూహం, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు వైసీపీ ప్రభుత్వం పరిష్కారం చూపించలేదని, గడచిన ఐదు ఏళ్ళల్లో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేకపోయిందన్నారు. ఎన్డిఎ కూటమి మహిళలు కోసమే ప్రత్యేకంగా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిందనిజరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునిల్ కుమార్ కు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్ కు కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బిజెపి నాయకులు పాలిచెర్ల భాస్కర్, నవీన్ రాజు, జగదీష్ రాజు, దశ్యంత్ రాజు, మణి, మోహన్ రాజు, భూపతి రాజు, నవీన్ శ్రీనాథ్, పెంచలయ్య, దావుద్, శ్రీను, బాలు, ప్రభాకర్, వెంకటేష్, మహేష్, రఫీ పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 17 ఏప్రిల్ 2024





## వన్నెపూడి గ్రామంలో పవన్, ఉదయ్ లకు మద్దతుగా ప్రచారం



శతఘ్ని న్యూస్: తెలుగుదేశం, బిజెపినాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పిఠాపురం శాసనసభ నియోజకవర్గం నుండి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడికూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న కొణిదల పవన్ కళ్యాణ్ కు, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మిడికూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ కీ మద్దతుగా వన్నెపూడి గ్రామంలో మహలక్ష్మి అమ్మవారి గుడి వద్ద నుండి ప్రచారం ప్రారంభించి ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ముందుగా మహలక్ష్మి అమ్మవారి గుడి వద్ద కొబ్బరికాయలు కొట్టి, అమ్మవారిని దర్శించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, కాకినాడ పార్లమెంటరీ కమిటి జనసేన కమిటీ సభ్యులు బవిరిశెట్టి రాంబాబు, మొయ్యళ్ళ నాగబాబు, బవిరిశెట్టి గోపాలకృష్ణ, గొల్లపల్లి కృష్ణార్జున, పచ్చిదల దత్త, దొడ్డిపట్ల గణేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు మొయ్యళ్ళ రాంబాబు, మొయ్యళ్ళ సత్యనారాయణ అధ్యక్షతన ప్రచారం ప్రారంభించారు. అనంతరం వన్నెపూడి గ్రామంలో ఇంటిఇంటికి వెళ్ళి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు వన్నెపూడి గ్రామంలో గల ఓటర్లు గాజుగ్లాసు పై ఓటు వేసి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని, కాకినాడ పార్లమెంటు సభ్యునిగా ఉదయ్ శ్రీనివాస్ ని గెలిపించుకొంటే పిఠాపురం నియోజవర్గాన్ని ఎలా అభివృద్ధి చేసుకొవచ్చో మేనిపెస్టో పాంప్లేట్ ను ఓటర్ల కు అందజేసి తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికలలో ఎన్.డి.ఏ కూటమి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ అభ్యర్థులను నెగ్గించుకుని డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్రంలో, కేంద్రంలో మద్దతు ఇవ్వాలని కేంద్రంలో బిజెపి {ఎన్.డి.ఏ}కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాలు ఏర్పడితే సుస్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడతాయని తద్వారా మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో ప్రయాణించబడుతుందని తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో వన్నెపూడి గ్రామ ఓటర్లులను తమకు గల 2 ఓట్లును గాజుగ్లాసు గుర్తులు పై వేసి పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యునిగా కొణిదల పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంట్ సభ్యునిగా తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ వ్యక్తిగతంగా ప్రతి ఓటరుని కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డిపట్ల బాబులు, దొడ్డిపట్ల బాబ్జి, మొయ్యళ్ళ వీరరాఘవ, గుడాల వీరస్వామి, మొయ్యళ్ళ శ్రీనివాసరావు, పచ్చిపాల దత్త, కంద శివ, పచ్చిపాల శివ, గొల్లపల్లి రాజారావు, యర్రా సతీష్, గొల్లపల్లి అప్పలరాజు, కంద శ్రీధర్ గొల్లపల్లికొండయ్య, రాసంశెట్టి కృష్ణ, ఓపెన్ రమేషుని దుర్గాడ గ్రామానికి చెందిన జనసేన నాయకులు కొప్పున రమేష్, గొల్లపల్లి గంగా ఈశ్వరుడు, కీర్తిచిన్న, కోలా నాని జీలకర్ర భాను, నేమాల కన్నయ్య, నాగబోయిన వీరబాబు, చేబ్రోలు జనసేన నాయకులు సఖినాల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రాడ గ్రామంలో పవన్ కళ్యాణ్ మద్దతుగా ఎన్నికల ప్రచారం!



శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం: పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను భారీ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని బీజేపీ నియోజవర్గ ఇంచార్జ్ బుర్రా కృష్ణంరాజు కోరారు. చిత్రాడ గ్రామంలో ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. సంక్షేమం, అభివృద్ధి సుస్థిర పాలన ప్రజలకు అందించే సామర్థ్యం కూటమికి మాత్రమే ఉందన్నారు. వైసీపీ 5ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో 20 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు అప్పులు మయంలో రాష్ట్రం ఒక డెవలప్మెంట్ కానీ లేదని రానున్న రోజుల్లో మన ప్రభుత్వం వచ్చి ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఏ ఇంటికి వెళ్లిన వాటర్ ని అడిగిన ప్రతి ఒక్కరి మాట గాజు గ్లాస్ కి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యేగా నెగ్గించి అసెంబ్లీకి పంపిస్తామని ప్రతి ఒక్కరి నోట రావటం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బిజెపి నాయకులు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జై భీమ్.. జై పవన్...

* పిఠాపురం దళిత సోదరుల ఆత్మీయ సమావేశంలో మారు మ్రోగిన నినాదాలు
* ఒక కులానికి పరిమితం కాకుండా అన్ని కులాలు నావే అని ప్రకటించిన శ్రీ పవన్ కళ్యాణ్ వెంటే మేమంతా –పిఠాపురం దళిత యువత

శతఘ్ని న్యూస్: జై భీమ్.. జై పవన్ కళ్యాణ్.. నినాదాలతో పిఠాపురం దళిత సోదరుల ఆత్మీయ సమావేశం మారు మ్రోగింది. పిఠాపురం నియోజకవర్గంలో మంగళవారం జరిగిన దళిత సోదరుల ఆత్మీయ సమావేశంలో వందలాది మంది దళిత యువత, మహిళలు, వృద్ధులు హాజరయ్యి వైసీపీ ప్రభుత్వం దళితులకు చేస్తున్న అన్యాయాలపై విరుచుకు పడ్డారు. దళితులకు రాజ్యాధికారం జనసేన పార్టీతోనే సాధ్యమవుతుందని ఒకరు, అనాదిగా ఎన్నో రాజకీయ పార్టీలను గెలిపిస్తూ వస్తున్నాం ఎవరూ కూడా దళిత సమాజానికి మేలు చేయలేదని ఒకరు, బీఎస్పీ అధినేత్రి మాయావతి గారిని హైద్రాబాద్ ఆహ్వానించి సన్మానం చేసిన ఏకైక నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అని ఒకరు, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురంలో పోటీ చేస్తున్నారు అనే ప్రకటన వచ్చిన దగ్గర నుండి పిఠాపురంలో ఉన్న దళితులకు ఆశలు చిగురించాయని యువతి, యువకులు వెల్లడించారు. ఒక కులానికి పరిమితం కాకుండా అన్ని కులాలు నావే అని ప్రకటించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి వెంటే మేమంతా నడుస్తామని ఘంటాపథంగా చెప్పారు.

* ఎస్సీలను మోసం చేసిన వ్యక్తి జగన్ – శ్రీ కె. నాగబాబు

ఎస్సీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత దళితుల నిధులు దోచుకొని, దళిత సమాజాన్ని మోసం చేశారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. దళిత సోదరుల ఆత్మీయ సమావేశంలో వందలాది మంది దళిత యువత, మహిళలు, వృద్ధులు చెప్పిన సమస్యలు స్వయంగా రాసుకున్న శ్రీ నాగబాబు గారు జై భీమ్.. అంటూ తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. దళిత యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్న వైసీపీ వైఖరి అర్థం చేసుకున్న యువత శ్రీ పవన్ కళ్యాణ్ గారి వైపు నిలబడడం మంచి పరిణామమని, శ్రీ పవన్ కళ్యాణ్ గారు కులాలను వేరు చేసి చూసే వ్యక్తి కాదని అన్నారు. దళిత యువత వ్యాపార రంగాల్లో రాణించాలని, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని ఆశించే నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అని అన్నారు. ఉమ్మడి మ్యానిఫెస్టోలో యువత కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.

* వాకపల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో 50 మంది దళిత సోదరులు జనసేనలో చేరిక

పిఠాపురం రూరల్ మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి 150 మందికి పైగా దళిత సామాజిక వర్గానికి చెందిన దళిత సోదరులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. వాకపల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో 50 మంది దళిత సోదరులు జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ శ్రీ నాగబాబు గారు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

